మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 17 ఫిబ్రవరి 2025 పేజీలు 8

- గత ప్రభుత్వం చేసిన తప్పుకు నేను శిక్ష అనుభవిస్తున్నా
- రాజకీయ లబ్ధి కోసం నిర్వాసితులను రెచ్చగొడుతున్నారు
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ
- జలమండలితో భేటీ అనంతరం ప్రకటన విడుదల

## ఉదండాపూర్ నిర్వాసితుల కోసం

# ఎవరితోనైనా పోరాడుతా

**జడ్చర్ల, మేజర్‌న్యూస్ :** ఉదండాపూర్ భూనిర్వాసితుల కోసం ఎవరితోనైనా పోరాడతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ముంపు బాదిల సమస్యను తన సమస్య అనుకొని పోరాడుతున్నానని, గత ప్రభుత్వం చేసిన తప్పుకు తాను శిక్ష అనుభవిస్తున్నా అని పేర్కొన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ముందున్నవన్నీ మంచి రోజులేనని భరోసా ఇచ్చారు. ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై ఆదివారం హైదరాబాద్ లోని జలమండలి కార్యాలయంలో రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహించిన ఉన్నతస్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో అనిరుధ్ రెడ్డి పాల్గొని, ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలను మంత్రికి, ఇతర అధికారులకు వివరించారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలు, వారికి పునరావాస సహాయం పెంచాలనే విషయంగా తాను ఎమ్మెల్యే కాకముందు నుంచీ పోరాడుతున్నానని, ఎమ్మెల్యే అయ్యాక మొదటి అసెంబ్లీ సమావేశంలో కూడా ఈ సమస్య గురించే మాట్లాడానని గుర్తు చేసారు. ఉదండాపూర్ ప్రాజెక్టు పాలమూరు ప్రాజెక్టుకు గుండె వంటిదని ఇది పూర్తయితే దీని ద్వారా కుడి, ఎడమ కాల్వలకు నీళు అందిస్తేనే 8 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని గుర్తు చేసామన్నారు. పాలమూరు ప్రాజెక్టులో అందరికంటే ఎక్కువగా నష్టపోయింది ఉదండాపూర్, వల్లూరు గ్రామస్తులేనన్న విషయాన్ని మంత్రి ఉత్తమ్ కు వివరించానని తెలిపారు. నిర్వాసితులకు ఇచ్చే పరిహారాన్ని పెంచే విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని గుర్తు చేసారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టు సామర్థ్యాన్ని ఒక టీఎంసీ పెంచి, ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.30 వేల కోట్లు పెంచుకుందని, ఆ సమయంలోనే ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యను పట్టించుకొని ఉంటే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారమైయ్యేదని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. అప్పుడు ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యను పరిష్కరించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుకు ఇప్పుడు తాను శిక్ష అనుభవించాల్సి వస్తోందని అనిరుధ్ రెడ్డి వాపోయారు. పరిహారం మొత్తాన్ని పెంచడానికి ప్రభుత్వం వద్ద నిధులు లేవని అంటే తాను అంగీకరించనని మరోసారి స్పష్టం చేసారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ఇచ్చే పరిహారం పెంచాల్సిందేనని సమావేశంలో తాను తేల్చి చెప్పానని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. తాను ఉదండాపూర్, వల్లూరుతో పాటు మిగిలిన 7 తాండాలకు చెందిన గ్రామస్తుల పక్షాన నిలబడిపోరాడుతానని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని చెప్పారు. దీని కోసం ఎవరితోనైనా పోరాడటానికి తాను సిద్ధమేనని ప్రకటించారు. డీజిల్ ధరలు పెరిగాయని కాంట్రాక్టర్లు చెప్తే వారికి వందల కోట్ల రుపాయల అంచనాలను పెంచి ఇచ్చిన సంఘటనలు అనేకం ఉన్నాయని, అలాగే రైతులకు నష్టం కలుగుతోందంటే వారికి ఇచ్చే పరిహారాన్ని పెంచడానికి కూడా ప్రభుత్వం ముందుకు రావాలని అనిరుధ్ రెడ్డి కోరారు. గతంలో పరిహారం పంపిణీ విషయంలో జరిగిన తప్పులను సరిదిద్దడానికి రీ సర్వే చేస్తున్నారని అన్నారు. సర్వే పూర్తయి అవార్డు పాసైతేనే పరిహారం విషయంలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని నిర్వాసితులు గుర్తించాలని కోరారు. ఉదండాపూర్ నిర్వాసితుల పక్షాన నిలబడి తాను చేస్తున్న పోరాటం కారణంగా తనకు మంచి పేరు వస్తుందనే ఈర్ష్యతో రాజకీయ లబ్ధి కోసం కొంత మంది వారిని రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అలాంటి వారి మాటలను నమ్మకూడదని హితవు చెప్పారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాతనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద నిర్వాసితులకు రూ. 42 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా



మిగతా 2లో

## పదిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- ఇందుకోసం విద్యా శాఖ ప్రణాళికలు రూపొందించి పక్కాగా అమలు
- జీపీఏ-10/10 సాధించినవిద్యార్థులకి ప్రత్యేక ప్రోత్సాహంగా చరవాణిని అందిస్తానన్న జిల్లా కలెక్టర్
- నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, డీఈఓ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పదో తరగతి లో ఉత్తమ ఫలితాలు సాదించాలంటే విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా ముందు నుంచే ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకొని చదువడం వల్ల మంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోవడానికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, డీఈఓ రమేష్ కుమార్ అన్నారు జిల్లావ్యాప్తంగా పలు ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులు ఉపాధ్యాయులతో చర్చించి ఉత్తీర్ణత శాతం పెంచేలా ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించాలనే అంశాలపై సమీక్షా సమావేశాలను నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహాన్నిస్తూ సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు దిశ నిర్దేశం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాఠశాలల సందర్శన సందర్భంగా పదో తరగతి ఫలితాల్లో10/10 సాధించిన విద్యార్థులకు ప్రోత్సహంగా మొబైల్ ఫోన్లను అందజేస్తానని తెలిపారు విద్యార్థుల్లో నెలకొన్న సమస్యలు, భయాందోళనలు పోగొట్టేలా పలు అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపుతున్నారు. తల్లిదండ్రులతో సమావేశం ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రుల బాధ్యతను విద్యార్థులకు ఇంటి వద్ద చదివేందుకు వాతావరణం కల్పించాలని వారికి

మిగతా 2లో

## మత్తు పదార్థాల నిర్మూలన గురించి పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు - జిల్లా ఎస్పీ





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆదివారం రోజు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, కొరియర్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ కానిస్టేబుల్ శ్యామప్ప, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

## మున్సిపల్ స్థలంపై

# మున్సిపల్ అధికారుల వాటెంత...?

- అన్యక్రాంతమవుతున్న కోట్లు విలువచేసే మున్సిపల్ స్థలాలు...!
- తొలగించిన ప్లాట్ల రాళ్ళను మళ్లీ పాతిన వైనం..!
- కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులపై సర్వత్ర విమర్శలు.!

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ కాలనీలో సర్వే నెంబర్ 54 /ఏ అఖిల బేగం వెంచర్ లో మున్సిపాలిటీకి చెందిన 1400 గజాల స్థలాన్ని ఓ మాజీ కౌన్సిలర్ భర్త, బిఆర్ఎస్ నేత ఆక్రమించుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఆక్రమించుకున్న మున్సిపల్ స్థలంపై గతంలో సూర్య దినపత్రికలో వివిధ కథనాలు రావడంతో అప్పట్లో స్పందించిన మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి, సిబ్బందితో కలిసి రాళ్లను తొలగించిన విషయం విధితమే.



మున్సిపల్ స్థలంలో రాళ్లు పాతి కబ్జా చేసుకున్న దృశ్యం.



కబ్జా చేసిన మున్సిపల్ స్థలంలో రాళ్లు తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు ఫైల్ ఫోటో..

మిగతా 2లో

## ఎవరితోనైనా పోరాడుతా

(మొదటిపేజీ తరువాయి)

సమావేశం పూర్తిగా సానుకూల వాతావరణంలో జరిగిందని, ఉదండాపూర్ నిర్వాసితులకు ముందు వచ్చేవన్నీ మంచి రోజులేనని పేర్కొన్నారు. పునరావాసం పెంపునకు సంబంధించిన ఫైలు పరిశీలనలో ఉందని, దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇవ్వడంతో పాటుగా అధికారులకు పలు సూచనలు ఇచ్చారని, అధికారులు ఆప్రకారంగానే చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ విషయంలో నిర్వాసితులకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదని పేర్కొన్నారు. అండగా ఉంటానని అన్నారు.

## పదిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)



సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాయంత్రం వేళలో వివిధ రకాల వేరుసెనుగ పప్పు దినుసులతో కూడిన బలవర్ధకమైన స్నాక్స్ ను అందజేస్తూ విద్యార్థులు వందశాతం లక్ష్యం ఛేదించేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులు కృత నిక్షయంతో పనిచెయ్యాలన్నారు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు టీశాట్ , డిజిటల్ మాధ్యమాల్లో టీశాట్, డిజిటల్ మాధ్యమాల ద్వారా పరీక్షలపై అవగాహన కల్పిస్తూ సందేహాలను నివృత్తి చేస్తున్నారు. విద్యార్థులు సమయపాలన, ఏకాగ్రతతో చదివి పరీక్షలకు సిద్ధమయ్యేలా చేయడం, పరీక్షలంటే భయపడటం కాకుండా, బాగా చదివిన వాళ్లు, తప్పనిసరిగా బాగానే రాస్తారని, విద్యార్థులందరూ విజయం సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు విద్యాశాఖ అధికారులు అవగాహన, ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ ఉపాధ్యాయులు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ప్రతిరోజు జిల్లాలోని ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ 100% ఉత్తీర్ణత పై దిశానిర్దేశం చేస్తున్నట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు డీఈవో కాంప్లెక్స్ సమావేశాలు, పాఠశాలలను సందర్శిస్తూ పదో తరగతి విద్యార్థులతో తరచూ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం, సత్ఫలితాలను పొందేలా పక్కప్రణాళికలు అమలు చేస్తామన్నారు ఈ నెల 20వ తేదీ నుంచి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ మార్చి నెల6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి మాసం 21నుంచి వార్షిక పరీక్షలు జరగనున్నాయని వాటిలో వందశాతం ఫలితాలలు సాధనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ మహా మండప నిర్మాణానికి సర్వే



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్,** తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి కి ప్రతిరూపంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి ప్రధానాలయం ముందు మహా మండప నిర్మాణానికి ఆదివారం సర్వే నిర్వహించారు. కొండపై గల ధ్వజస్తంభం సమీపంలో మహా మండప నిర్మాణానికి అనువైన స్థలం పై సర్వే చేయడం జరిగిందని దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో భక్తులు ఊహించిన విధంగా ప్రధానలయం సరికొత్త హంగులతో నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈయన వెంట పాలక మండల సభ్యులు భాస్కరాచారి ,ఆలయ సిబ్బంది ఉన్నారు.

# మాలధారణ చేపట్టడం పూర్వజన్మ సుకృతం

## - జాజాపూర్‌లో కన్నుల పండుగగా మహా పడిపూజ - గురు స్వామి శివ శ్రీ డాక్టర్ రాజ్ కుమార్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో శివాలయం వద్ద ఆదివారం ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం ఎంతో కన్నుల పండుగగా కొనసాగింది గ్రామ పురవీధుల గుండా శివనామస్మరణతో స్వాములు స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు ఈ స్వామివారి పల్లకి ఊరేగింపులో దారి పొడవున భక్తులు రోడ్డుపై నీళ్లు చల్లి శుభ్రం చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు అనంతరం శివాలయం వద్ద ద్వాదశ జ్యోతిర్లింగాల నిర్వహించారు అనంతరం దేవాలయం వద్ద గురుస్వామి శివ శ్రీ డాక్టర్ రాజ్ కుమార్ గురు స్వామి పవన్ ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం ఎంతో వైభవంగా కొనసాగింది. స్వామివారికి అభిషేకం అలంకరణ చేశారు. స్వామివారి పడిపూజ కార్యక్రమాన్ని డాక్టర్ మధుసూదన్ రెడ్డి చేపట్టారు అనంతరం శివ స్వాములకు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూగోమాతలో సకల దేవతలు కొలువై ఉంటాయని గోమాతను నిత్యం పూజించడం గోవులను పెంచి పోషించడం ఎంతో శుభదాయకమని గురు స్వామి ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ భక్తి ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. నిత్యం దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాలు చేపట్టడం తో పాటు పాడిపంటలు సుఖశాంతులతో ప్రజలు సుభిక్షంగా ఉంటారని అన్నారు. నియమానిష్టలతో దీక్ష చేపట్టిన శివ స్వాములు దీక్ష పూర్తి చేసిన తర్వాత ఆధ్యాత్మిక కార్యక్రమాలు విరివిగా చేపట్టి దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. భక్తితో ఏదైనా సాధించవచ్చని భక్తి భావన అలవర్చుకోవడం తోపాటు సేవా దానగుణం కలిగి ఉండాలని అన్నారు. దీక్ష చేపట్టిన స్వాములు పరమశివుడి దర్శనం కోసం శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనానికి పాదయాత్ర తరలి వెళ్తారని వారి దీక్ష దివ్యంగా జరగాలని ఆకాంక్షించారు. దైవ మార్గంతోనే మానవునికి ముక్తి లభిస్తుందని దైవచింతన అలవర్చుకోవడం భవిష్యత్ తరాలకు అందించాలని పిలుపునిచ్చారు. గురు స్వామి శివ శ్రీ డాక్టర్ రాజ్ కుమార్ చేపట్టిన ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రసంగం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శివ స్వాములు గురు స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన రాజవాలి దర్గా ఉర్సు ఉత్సవాలు





**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని వెలసిన హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గాలో మూడు రోజులపాటు జరిగిన ఉర్సు ఉత్సవాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆదివారం దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ జాతీయ అధ్యక్షుడు ఖాదర్గోరి హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గాకు సద్దర్ సమర్పించి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఖాదర్ గోరి మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా రాజావళి దర్గా ఉర్సు ఉత్సవాలకు తనవంతుగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల మతాలకు అతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉర్సు ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్న ప్రజలకు ప్రత్యేక అభినందనలు ఆయన తెలిపారు. రాజావలి దర్గా ఆవరణ చుట్టు ప్రహరీ గోడను నిర్మించుటకు తనవంతుగా సహాయం చేస్తానని దర్గా కమిటీ నిర్వాహకులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షుడు అయుబ్ ఖాన్, ఖాదర్ గోరి మిత్రబృందం ఎన్మనగండ్ల లక్ష్మణ్, రాయక్కల్ సమ్మద్, నాగ కృష్ణ, దర్గా కమిటీ నిర్వాహకులు ఖాజా హుస్సేన్, రఫీ, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ జాన్ వెస్లీకి ఘనంగా సన్మానం

## - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేకంగా ఉద్యమం చేయాలి - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ






**అమరచింత, మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ జాన్ వెస్లీ ఎంపికైన తర్వాత మొట్టమొదటిగా అమరచింత మండల కేంద్రానికి ఆదివారం రాత్రి 8 గంటలకు విచ్చేసిన నేపథ్యంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కాంగ్రెస్, సిపిఐ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు అమరచింతలోని భగత్ సింగ్ విగ్రహం నుంచి ప్రధాన రహదారి వెంబడి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఊరేగింపు చేశారు. అనంతరం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు ప్రధాన రహదారి లో ఏర్పాటుచేసిన అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షుడు కేశం నాగరాజు గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు, బీఆర్ఎస్ నాయకులు నాగభూషణం గౌడ్, ప్రజా సంఘాల నాయకులు అందరూ జాన్ వెస్లీకి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు టి. సాగర్, భూపాల్, కిల్లె గోపాల్, ఎండి జబ్బార్, జిల్లా నాయకులు మహమూద్, వెంకట్ రాములు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జివిఎస్ గోపి, జిల్లా నాయకులు ఆర్ ఎన్. రమేష్, అజయ్, పురపాలక సంఘం జిల్లా నాయకులు ఎం ప్రభాకర్, తదితరులు జాన్ వెస్లీకి ఘనంగా సన్మానించారు.

## మున్సిపల్ అధికారుల వాటెంత...?

(మొదటిపేజీ తరువాయి)

రాళ్లు తొలగించిన మున్సిపల్ స్థలంలో అధికారులు ఎలాంటి కంచె ఏర్పాటు చేయలేదు, ఆ స్థలాన్ని కాజేసేందుకు మాటు వేసుకున్న సదరు వ్యక్తి నిత్యం పర్యవేక్షణ చేసేవాడని సమాచారం, కాగా గతంలో ఉన్న కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి బదిలీపై వెళ్లడంతో ఇదే అదునుగా భావించిన సదరు వ్యక్తి నూతనంగా వచ్చిన మున్సిపల్ అధికారులతో ఒప్పందం చేసుకొని గుట్టు చప్పుడు కాకుండా రాళ్లు పాతినట్లు పట్టణంలో పలువురు ఆరోపిస్తున్నారు, కోట్లు విలువ చేసే మున్సిపల్ స్థలంలో గతంలో తొలగించిన ప్లాట్ల రాళ్లు మళ్లీ పాతడంపై కల్వకుర్తిలో చర్చనీయాంశమైంది, ఈ మున్సిపల్ స్థలంపై మున్సిపల్ అధికారులకు వాటెంత అంటూ పట్టణంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, మున్సిపల్ స్థలాలను కాపాడాల్సిన అధికారులే అక్రమాలను ప్రోత్సహించడంపై సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్నారు, కోట్లు విలువచేసే మున్సిపల్ స్థలాలు అన్యక్రాంతమవుతున్న మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు కల్వకుర్తి పై ప్రత్యేక దృష్టి సారించి కబ్జాకు గురవుతున్న మున్సిపల్ స్థలాలను స్వాధీనం చేసుకుని, కంచె ఏర్పాటు చేసి ప్రజల అవసరాలకు వినియోగించాలని కోరుతున్నారు.

## యువత స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకోవాలి

### - దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగాలు రాలేదని యువత ఏరోజు నిరాశ చెంద కుండా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం అడ్డాకుల మండల కేంద్రంలో బీ.ఆర్.ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రారంభించిన చాయ్ టైమ్స్ కాఫీ షాప్ ను ఆదివారం సందర్శించి నిర్వాహకులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న బీఆర్ఎస్ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. అనంతరం రామచంద్రపురంలో పెద్దకాపు శేఖర్ రెడ్డి కూతురు వివాహానికి, అదేవిధంగా కాటవరంలో ఒక్క భీమన్న కుమారుడు కార్తీక్, లక్ష్మి వివాహాలకు హాజరై నూతన దంపతులకు ఆశీర్వదించారు. కార్యక్రమంలో అడ్డాకుల మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు దీక్షను విజయవంతం చేద్దాం

### - బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** ఈ నెల 18వ తేదీన ఆమనగల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు దీక్షను విజయవంతం చేద్దామని బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ పిలుపునిచ్చారు. ఆదివారం సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రైతు దీక్షకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు, రైతులు, రైతు సంఘాల నాయకులు, ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు, ఈ సమావేశంలో నాయకులు రమేష్ గౌడ్ ,శేఖర్ ,అల్లుడు కృష్ణ ,శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్ఐకి కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు




**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నూతన సబ్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శివనంద్ కి, మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరిగె యాదయ్య మాదిగ ఆధ్వర్యంలో, ఉమ్మడి దోండ్లపల్లి నాయకులు కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాంతయ్య, రాగపల్లి శేఖర్,దోపా యాదయ్య, చెన్నయ్య, లింగం, చెన్నయ్య, కురుమూర్తి, కుమార్ ఉన్నారు.

# ఒకే బ్యాంకుతో అవస్థలు పడుతున్న ఖాతాదారులు

### - మండల కేంద్రంలో మరొక బ్యాంకును ఏర్పాటు చేయాలి




**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధి ధిలోని 20 గ్రామాలకు ఒకటే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఉండడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. మండల కేంద్రంలో 1981 లో ఐఓబి ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 22వేల దాకా సేవింగ్ ఖాతాలు 7 ఏడు వేల పంట రుణాల ఖాతాలు ఐదువేలు మహిళా సంఘాలతో పాటు ఇతర ఖాతాలు ఉన్నట్లు బ్యాంకుమేనేజర్ సుదర్శన్ ఫీల్డ్ ఆఫీసర్ అజిత్ తెలిపారు. అధిక ఖాతాలతో రద్దీ ఎక్కువగా ఉండడంతో బ్యాంకు లావాదేవీలు సకాలంలో జరగడం లేదు. పంట రుణాల కోసం రైతులు నెలల తరబడి బ్యాంకు చుట్టూ తిరగాల్సి వస్తుందని వాపోతున్నారు. రైతుభరోసా ప్రభుత్వ పథకాల ద్వారా విడుదల అయ్యే డబ్బుల సమాచారం కోసం బ్యాంకుకు వెళ్లినా గంటల తరబడి లైన్లో నిలబడాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. మహిళా సంఘాలు రుణాల కోసం గానీ డబ్బులు చెల్లించడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. ఇంతవరకు చాలా మహిళా సంఘాలు ఇతర మండలాలలోని బ్యాంకులను ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. వృద్ధులు పింఛన్ల కోసం రద్దీలో నానాయాతన పడుతున్నారు. బ్యాంకులో డబ్బులు తీసుకోవాలన్నా చెల్లించాలన్న ఒకే కౌంటర్ ఉండడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. ఇది చాలదన్నట్టు బ్యాంకు సిబ్బంది ఒకరిద్దరూ ఖాతాదారులపై పొగరుగా దురుసుగా ప్రవర్తించిన సందర్భాలు ఉన్నాయి. ప్రైవేటు వ్యక్తులను గ్రామాలలో నియమించుకున్న బిజినెస్ కరస్పాండెంట్ల లావాదేవీలకు అధిక ప్రాధాన్యత నిస్తూ బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. బ్యాంకు సిబ్బంది పనితీరుతో పాటు ఖాతాదారుల సమస్యలను పై అధికారులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. మండలానికి ఒకే బ్యాంకు ఉండడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గతంలో మరొక బ్యాంకును ఏర్పాటు చేయాలని గత పాలకులకు సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. నూతన బ్యాంకు ఏర్పాటు కోసం గత నెల క్రితమే ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల తో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎంపీ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి మండల కేంద్రంలో మరొక నూతన బ్యాంకును ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఒకే బ్యాంకుతో ఖాతాదారులు ప్రతినిత్యం లావాదేవీలకు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన రైతు పాండురంగారెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేకచొరవ చూపి మరొక బ్యాంకును ఏర్పాటు చేయాలన్నారు.



బ్యాంకులో రద్దీ ఎక్కువగా ఉండటంతో పంట రుణాలు మహిళా పొదుపు సంఘాల నెలనెలా డబ్బుల చెల్లించడానికి మహిళలు ఇబ్బంది పడుతున్నామని వంగూరు గ్రామానికి చెందిన తిప్పరెడ్డిపల్లి పార్వతమ్మ తెలిపారు. ఇప్పటికైనా వంగూరులో మరొక బ్యాంకును నెలకొల్పితే ఇబ్బందులు తొలుగుతాయని అన్నారు.

## విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి

### - డిఇఓ రమేష్ కుమార్ -అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** విద్యార్థులకు విభిన్న నైపుణ్యాల ను పెంపొందించడానికి అవకాశాలను పాఠశాల స్థాయిలోనే ఉపాధ్యా యులు కల్పిస్తూ కమ్యూనికేషన్, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత తోకూడిన నాయకత్వ లక్షణాలు వారి భవిష్యత్తు జీవిత విజయానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని నాగర్ కర్నూల్ విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆదివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. కలెక్టర్‌గా ఎం యశ్వంత్, డీఈవోగా ఐ. రామ్ చరణ్, ఎంఈవోగా బి. విజయ్ కుమార్, ఎయంఓగా ఏ శివమణి, యస్ఓగా సైదులు, బి చరణ్ వ్యవహరించగా, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని అనాధ విద్యార్థులే అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతుంటారని, వారి అవసరాలను గుర్తించి సిబ్బంది ఎల్లవేళలా పని చేయాలని సూచించారు. విద్యార్థులకు చిన్నతనం, పాఠశాల స్థాయి నుండి నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని సూచించారు. తద్వారా మనం వారిని మంచి నాయకత్వ లక్షణాలు, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దగలుగుతామని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టరుల అధికారి షర్ఫుద్దీన్, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, యు ఆర్ ఎస్ ప్రిన్సిపల్ వి. రాధా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని సన్మానించిన గ్రామ యువజన నాయకులు



**శ్రీరంగపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ను వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ యువజన నాయకులు కార్యకర్తలు పుట్టినరోజు సందర్భంగా రాజన్నను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ రాజన్న అని పిలిస్తే ఎలాంటి సమయంలోనైనానేనున్నా అంటూ అండగా నిలిచే మా శ్రీరంగాపురం నాయకుడు మకుటం లేని మారాజు కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీరంగాపూర్ మండల మాజీ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సన్మాన కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ యువజన నాయకులు ప్రవీణ్ కుమార్, పవన్ కుమార్, నారాయణ, ఇమ్రా న్, ఆంజనేయులు, శ్రీనివాసులు ,సురేష్,ఉదయ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో హాయిగా జీవిస్తూ మీరు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు రాజన్నకు తెలియజేశారు.

## ప్రతిభా పరీక్షలు విద్యార్థి జ్ఞానాభివృద్ధికి దోహదపడతాయి

**- జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ సంఘం అధ్యక్షులు జె.శ్రీనివాసరెడ్డి**




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రతిభా పరీక్షలు విద్యార్థి జ్ఞానాభివృద్ధికి దోహదం చేస్తాయని నాగర్ కర్నూల్ జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం అధ్యక్షులు జె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టీపీటీఎఫ్ జిల్లా కమిటీ, అచ్చంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆదర్శ పాఠశాల ఆవరణలో పదవతరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పోటీ పరీక్ష కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతిభా పరీక్షలు విద్యార్థులకు ఎంతో ఉపయోగం అని పేర్కొన్నారు. పట్టణం కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్, కస్తూర్బా పాఠశాలల నుండి 350 పైగా విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు బషీర్ అహ్మద్, బుచ్చయ్య, విష్ణుమూర్తి, ప్రధానోపాధ్యాయులు బాల స్వామి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భాస్కర్, ఉపాధ్యక్షులు ఉషన్న, పర్వతాలు కార్యదర్శి అజాహార్, డివిజన్ కమిటీ నేతలు కుర్మయ్య, నిఖిల్, రాజు, ప్రశాంత్, రమేష్, జేమ్లా, లింగామయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్రిన్ బేగంకు రక్త దానం చేసిన యువ శక్తి ఫౌండేషన్ సభ్యుడు గణేష్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పాలమూరు జిల్లా ఏరియా హాస్పిటల్ లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిండు గర్భిణీ అఫ్రీన్ బేగం స్త్రీ కి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ మెంబెర్ గణేష్ పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంక్ లో అరుదుగా దొరికే బి - నెగటివ్ బ్లడ్ లేకపోవడంతో ఆందోళనలో కుటుంబ సభ్యులు. స్థానికుల సమాచారం మేరకు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించడంతో 5 నిమిషాల్లోనే ఏర్పాటు చేశారు అడిగిన వెంటనే వచ్చి మానవతా హృదయంతో బి నెగటివ్ డొనేట్ చేసిన యువశక్తి ఫౌండేషన్ మెంబెర్ చిన్నదర్ పల్లి గణేష్ కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు రక్తం షాప్ లలో దొరకడానికి సరుకు కాదు,,, మానవ శరీరంలో మాత్రమే తయారయ్యే సహజ ప్రక్రియ. కాబట్టి సాటి మనిషి ప్రాణాల్ని కాపాడటానికి మరో దేవుని రూపంలో వచ్చేది సాటి మనిషి అందరం అవగాహన చేసుకోవాలి ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయండి. అవసరమైన సమయాలలో స్పందించి నిండు ప్రాణాన్ని కాపాడండి

## వేరుశనగ ధర 7300



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం వేరుశనగ గరిష్టదర 7300, మద్యాంతర ధర 6809, కనిష్ట ధర 5602 ధర పలికింది, వ్యవసాయ మార్కెట్ యార్డులో 253 మంది రైతులు 2280 క్వింటాల 7599 బస్తాల వేరుశనగను మార్కెట్ యార్డులో విక్రయించారు, రైతులకు మధ్యాహ్నం భోజనం తో పాటు త్రాగునీటి సదుపాయం మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో కల్పించారు. దళారుల చేత మోసపోకూడదని రైతులు పండించిన తమ పంటను మార్కెట్ యార్డులోనే విక్రయించాలని మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు రైతులకు సూచించారు.



## మార్కెట్‌కు భారీగా వేరుశనగ

**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల కేంద్రంలో గల బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వేరుశనగ భారీగా వచ్చింది. ఆదివారం ఒక్కరోజే" 10,071 బస్తాల" వేరుశనగను మార్కెట్ యార్డ్‌కు రైతులు తీసుకురావడం జరిగింది, క్వింటాల్‌కు గరిష్టంగా రూ.6960ధర పలకగా,క్వింటాల్‌కు కనిష్టంగా రూ.4809 ధర పలికినట్లు మార్కెట్ యార్డ్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

# సంపద సృష్టించే కార్మికులకు కేంద్ర బడ్జెట్లో మోసం

**- దళితులు బలహీనవర్గాలకు నిధుల్లో కోత - దేశ సంపదలు పెట్టుబడిదారులకు దోచిపెడుతున్న బిజెపి**

**- 18,19 తేదీల్లో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



**పాలమూరు మేజర్‌న్యూస్:** అరుగాలం పాటు కష్టపడి సంపద సృష్టించే కార్మికులకు బిజెపి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించకుండా తీవ్రంగా మోసం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తీవ్రంగా విమర్శించారు.సీపీఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని అరుంధతి భవన్ లో ఆదివారం "2025- 2026 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ -వివిధ రంగాలపై ప్రభావం" అంశం పై జరిగిన సెమినార్‌కు ఆయన ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. ప్రపంచంలో ఎక్కడా లేని కుల వివక్షత దేశంలోనే ఉందని, కుల అసమానతలు నిర్మించాల్సిన ప్రభుత్వాలు కుల అసమానతలు పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్లో భారీగా కోత విధించడమే అందుకు నిదర్శనం అన్నారు. అణగారిన ప్రజలకు ఉపయోగపడే వైద్య రంగాలకు కేవలం రెండు శాఖ నిధులు కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. రైతు ఎరువులు,ఆహార సబ్సిడీలు తగ్గించిందని ఆందోళన వ్యక్తం చేశారు. 50 శాతం ప్రైవేటు విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలపై భారం వేసిందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి హామీ అమలు కాలేదని, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. యావత్ ప్రజానీకం పైన బిజెపి ప్రభుత్వం వివక్షత చూపుతోందని బడ్జెట్ కేటాయింపులే అందుకు నిదర్శనం అన్నారు. కార్పోరేట్లకు 7 లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చి దేశ సంపదను దోచిపెడుతుందని తెలిపారు. తెలంగాణ పట్ల తీవ్ర వ్యతిరేక భావంతో ఉందని, రాష్ట్రంలో బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉన్న రాష్ట్రానికి నిధులు తేలేకపోయిందని, రాష్ట్రానికి నిధులు తేలేని బిజెపి మంత్రులు ఎంపీలు పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజన హామీ చట్టం అమలు చేయలేదని, రాష్ట్రంలో పదివేల పరిశ్రమలు మూతపడ్డ పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం పట్ల ఈనెల 18, 19 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే న్యూస్ లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చలేదని ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇస్తామన్న హామీని నిల పెట్టుకోలేకపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్ర పోరాటం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్ మాట్లాడుతూ ఉద్యోగుల పన్ను 30 శాతం తగ్గలేదని , కార్పొరేట్లకు మాత్రం 15శాతం పన్ను తగ్గించిందని విమర్శించారు. బిజెపి బాడీ ప్రభుత్వం రైతులకు కనీసం మద్దతు ధరపై రాతపూర్వకంగా హామీ ఇచ్చి అమలు చేయలేదని, పదివేల మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇలాగే కొనసాగితే ఆహార కొరత ఏర్పడి దేశం సంక్షోభం లోకి నెట్టి వేయబడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్ లు తెచ్చి 13 గంటల పని భారాన్ని మోపుతుందని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు అధ్యక్షతన జరిగిన సెమినార్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, వెంకట్ రాములు,జిల్లా వర్గ సభ్యులు కిల్లె గోపాల్, ఎన్ కురుమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు చంద్రకాంత్, పద్మ, ప్రశాంత్, సిపిఐ జిల్లా కార్యదర్శి బీ.బాలకిషన్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు ఆత్మ రక్షణ శిక్షణ అవసరం

**- తెలంగాణ రాష్ట్ర కుంగ్-ఫు చీఫ్ ఇన్స్ట్రక్టర్ నక్క బాల్ రాజ్ - విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రధానం**



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** విద్యార్థులకు చదువుతోపాటు ఆత్మరక్షణ కళల్లో శిక్షణ ఎంతో అవసరమని తెలంగాణ రాష్ట్ర కుంగ్-ఫు చీఫ్ ఇన్స్ట్రక్టర్ నక్క బాల్ రాజ్ అభిప్రాయపడ్డారు. న్యూ మాంక్స్ కుంగ్-ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్థానిక కుంగ్-ఫు ఇన్స్ ట్రక్టర్ కె.సత్యం నేతృత్వంలో కుంగ్-ఫు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఆదివారం జడ్చర్లలోని స్థానిక శ్రీ రాఘవేంద్ర పాఠశాలలో బెల్ట్ గ్రేడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూ మాంక్స్ కుంగ్-ఫు తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్స్ ట్రక్టర్ నక్క బాల్ రాజ్ హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం తప్పనిసరి అని,మనం తినే ఆహారంతో పాటు గాలి నీరు కూడా కలుషితమైన తరుణంలో వాటిని అధిగమించేందుకు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని అన్నారు. అందుకు ప్రతిరోజు ఏదో ఒక వ్యాయామం తప్పనిసరి చేయాలని సూచించారు. ప్రతిఒక్కరు తమ శరీరంపై శ్రద్ధ వహించాలన్నారు. చిన్నప్పటి నుండే ఈ అలవాటు ఉన్నట్లయితే ఎలాంటి రుగ్మతలకు తావు ఇవ్వలేమని అన్నారు. ఎగ్జామినర్లుగా వ్యవహరించిన అసిస్టెంట్ చీఫ్ ఇన్స్ ట్రక్టర్లు జి.రమేష్, సి.రాములు విద్యార్థులకు ఎన్నో కొత్త మెలకువలను నేర్పించారు. కార్యక్రమంలో శ్రీ రాఘవేంద్ర పాఠశాల కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి, షాద్ నగర్ కుంగ్-ఫు ఇన్స్ ట్రక్టర్ నరేష్, హనుమంతు బాలానగర్ గురుకుల టీచర్ అనురాధ, పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రం రేవల్లి లో ఉన్న జెడ్ పి ఎచ్ ఎస్ పాఠశాల లో చదువు కున్న పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జెడ్ పి ఎచ్ ఎస్ పాఠశాల లో 1988-89 సంవత్సరం లో 10 వ తరగతి చదివిన 32 మంది విద్యార్థులు కలిసి, అప్పుడు తమకు విద్య బుద్దులు నేర్పిన ఉపధ్యాయులను కలుపుకుని ఆదివారం రోజు పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకొని,వచ్చిన ఉపాధ్యాయులు అందరిని పూలమాలలతో శాలువా కప్పి సత్కరించారు.పాఠశాల సమయంలో తాము చేసిన స్నేహాలు, చదువుకునే సమయంలో రాగ ద్వేషాలు లేకుండా అందరితో కలిసి ఆడుతు పాడుతు గడిపిన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు ఇన్ని సంవత్సరాల తర్వాత ఈరోజు తోటి మిత్రులను కలుసుకోవడం, ఆ సమయంలో తోటి మిత్రులతో చేసిన చిలిపి చేష్టలు మళ్లీ ఆ రోజులు తిరిగి రావని ఎలాంటి కలమశం లేకుండా ఆడి పాడిన రోజులను గుర్తుకు చేసుకొని ఈరోజు ఇలా కలవడం చాలా సంతోషంగా ఉందని ఆనంద వ్యక్తం చేశారు. చిరకాలం చిరస్థాయిగా ఉండే స్నేహం చిన్ననాటి స్నేహమేనని అలాంటి మిత్రులు అందరూ ఒకే చోట కలవడంతో పండుగ వాతావరణం నెలకొందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తమ అనుభవాలను ఉపాధ్యాయులతో, స్నేహితులతో పంచుకున్నారు. అలాగే అందరూ ఇప్పుడు ఎలాఉన్నారు, ఏం చేస్తున్నారు అని మరొకసారి అందరూ ఒకరి విషయాలు ఒకరు తెలుసుకుని ఎంతో సందడిగా కార్యక్రమన్ని పూర్తిచేసుకున్నారు.అప్పటి ఉపాధ్యాయులు మక్సుద్ద వల్లి, విష్ణువర్ధన్ రావు, రావునరసింహారెడ్డి, జానకిరామ్ రెడ్డి, రాఘవరెడ్డి, నాగం వెంకట్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, లు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎప్పుడో 36 సంవత్సరాల క్రితం తాము విద్య నేర్పిన విద్యార్థులు తమను గుర్తు పెట్టుకుని,తమపై గౌరవంతో ఇప్పుడు వారు వివిధ హోదాలలో, వివిధ రంగాలలో పనిచేస్తున్న కూడా అందరూ కలిసి ఈ కార్యక్రమనికి తమ సమక్షంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మాన్ గండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల1994-95 విద్యా సంవత్సరానికి చెందిన10వ,తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం యన్మాన్ గండ్ల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.30ఏళ్లు పూర్తి కావడంతో ఆత్మీయ సమ్మేళనంతో పాటు పాఠశాలకు రూ.25000 రూపాయల విలువగల లాకర్ ను వితరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని అప్పటి గురువులు సిద్ధలింగప్ప, జమీల్, నారాయణ, లక్ష్మణ్, నర్సింలు కలిసి వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని మురిసిపోయారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, రుద్రారం మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ అతని స్నేహితులు (1994-95 విద్య సంవత్సరానికి చెందిన) వారు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



**కల్వకుర్తి మేజర్ న్యూస్. :** దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్ర ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, గౌసుద్దీన్, గొడుగు చంద్రశేఖర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, తాండ్ర తిరుపతయ్య, ఆవ ఐలేను, మల్లారెడ్డి, గొడుగు లక్ష్మయ్య,గంజి రమేష్, ఆంజనేయులు, వెంకటయ్య, యువజన నాయకులు వట్టపు కిషోర్, మార్చల్ల శ్రీనివాసులు, పలుస శ్రీకాంత్ గౌడ్, రాజు గౌడ్, రామకృష్ణ, రమేష్, అల్లుడు కృష్ణ, రాము గౌడ్, శరత్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు

## వనపర్తి అభివృద్ధిలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ బాలకిష్టయ్య పాత్ర కీలకం

**- దయానంద్ ముదిరాజ్**



**వనపర్తిటౌన్ మేజర్న్యూస్:** ఆదివారం వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో ఇండోర్ స్టేడియ%శీ% క్రీడా ప్రాంగణానికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ బాల క్రిష్టయ్య పేరు పెట్టాలని అభిప్రాయం పడ్డారు గతం లో బాల కృష్ణయ్య స్టేడియం శిధిలావస్థ లో ఉందని నూతన స్టేడియం నిర్మించారు. గతంలో స్టేడియం గ్రౌండ్లో బాల క్రిష్టయ్య పేరుతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి హాకీ మరియు ఫుట్బాల్ వివిధ రంగాల్లో క్రీడాకారులు ఈ ప్రాంగణం నుంచిరాష్ట్ర మరియు జాతీయస్థాయిలో పాల్గొని ఉన్నత ఉద్యోగాలలో స్థిర పడారు వనపర్తి నియోజకవర్గ%శీ%లో డాక్టర్ బాల కిష్టయ్య పాలన విద్యా సంస్థల అభివృద్ధి నూతన భవనాలు జరిగాయని రేపటి భావితరాలు ఇలాంటి నాయకులు మార్గ దర్శకం నేటి కి డాక్టర్ బాల క్రిష్టయ్య అంటే వనపర్తి ప్రజలు రెండు చేతులతో మొక్కుతారని తెలిపారు తక్షణమే అధికారులు ప్రజా ప్రతినిధులు డాక్టర్ బాల క్రిష్టయ్య క్రీడా ప్రాంగణ%శీ% పేరిట బోర్డు ను ఏర్పాటు చేయాలని కోరారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడాకారులను సన్మానించిన విశ్రాంతి పిఈటి బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్** గత నెల జనవరి 7 న హైదరాబాద్ దోమలగూడ గవర్నమెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో, హైదరాబాద్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ ఎంపికలో నారాయణపేట జిల్లా క్రీడాకారిణులు, క్రీడాకారులు పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు జిల్లా నుండి ఎంపికైన 11 మంది క్రీడాకారులను ఆదివారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ,జిల్లా నూతన అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను శాలువా, మెడల్, ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించారు. జిల్లా నూతన అధ్యక్షుడు సత్య ఆంజనేయులు మాట్లాడుతూ నన్ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర షూటింగ్ బాల్అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి. గోపాలముకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ,షూటింగ్ బాల్ క్రీడలకు, క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తానని, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీస్తానని, జాతీయస్థాయి క్రీడల్లో రాణించి మన జిల్లాకు కీర్తి ప్రతిష్టను పెంచాలని సత్య ఆంజనేయులు తెలిపారు. . రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలకు జిల్లా నుండి పంపుటకు కృషి చేస్తానని , మన జిల్లా నుండి 11 మంది క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం గొప్ప విషయమని, గర్వకారణం అని దీని వెనకాల గోపాల్ సార్ కృషి చాలా కలదని,సత్యాంజనేయులు తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 21 నుండి 23 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆదేశాల మేరకు సత్య అంజనేయులును జిల్లా నూతన అధ్యక్షునిగా నియమించానని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి లు శ్రీలత ,గాయత్రి, తల్లిదండ్రులు ఓబ్లేష్ ,మేస్త్రి శివకుమార్ , తిప్పన్న,నర్సింలు, అనిల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## నాల్గవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ ప్రగతిశీల హమాలీ %డ% మిల్ వర్కర్స్ యూనియన్ (రి నెం ఇ-1917 అనుబంధం టియుసిఐ) రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈ నెల 21న రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో జరగబోతున్నాయి. అని రాష్ట్ర సభలను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ఇప్పుడు %జూ% తెలంగాణ ప్రగతిశీల హమాలీ %డ% మిల్ వర్కర్స్ యూనియన్ (రి నెం ఇ-1917 అనుబంధం టియుసిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలు గోడపత్రిక విడుదల చేశారు..ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు మూడు లక్షల పైగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీ అండ్ మిల్ కార్మికులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారు ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ సివిల్ సప్లై గ్రైనేట్ మార్బుల్ ప్రభుత్వ ప్రైవేటు గోదాముల్లో మార్కెట్ రైల్వే ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్ బజార్ హమాలీ జట్టుమట కలిసి దడవాయి పేర్లతో వీరిని పిలుస్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న పాలకులు నేటికీ ఎటువంటి చెడ్డబద్ధమైన హక్కులు కల్పించడం లేదు పాలకుల నిర్లక్ష్యం అర్థం అవుతుంది. కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కార్మికుల యొక్క వేతన ఒప్పందాలు వ్యాపార వర్గాల దయదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నాయి పని భద్రత హక్కులు కల్పించడం అనేక పోరాటాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రులు ఇచ్చిన గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారుల దృష్టికి తెచ్చిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. హమాలీ మిల్ వర్కర్స్ కు సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని , హమాలీ ఆపరేటర్స్ దినసరి కూలి గుమస్తాలకు సంక్షేమాలు వర్తింపుకై సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రావిడెంట్ ఫండ్ చట్టం అమలు చేయాలని అన్నారు కార్మిక రాజ్య బీమా ఈఎస్ఐ అమలు చేయాలి కనీస వేతనాలు నెలకి 26,000 అందేటట్లు జీవోలు సంహరించాలి పెండింగ్ జీవోలను వెంటనే విడుదల చేయాలి కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు నిలిపివేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మన్న అయ్యప్ప రాజు స్మైలాబు నాగప్ప రాజు నరసింహ పి రాజు ఎర్రంజప్ప తదితరులు పాల్గొన్నారు.

## 18న ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి రైతు వేదికలో ఈనెల 18 మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజప్ప గౌడ,యూత్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ అన్నారు. ఆదివారం పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సహకారంతో కందూరు రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, వాకిటి శ్రీహరి అన్న సేన సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కావున రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడంతో పాటు కంటిలో పొరలు (శుక్లాలు) ఉన్న వారికి మహబూబ్నగర్ ఏనుగొండ ఆస్పత్రికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేసి 1 వారానికి సరిపడా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరానికి వచ్చే రోగులు తమ గుర్తింపు కార్డులు ఓటర్ కార్డు, ఆధార్ కార్డు తీసుకురావాలని పేర్కొన్నారు. కావున గ్రామ ప్రజలు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పల్లె సురేష్, ఆంజనేయులు గౌడ్,కె.నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ అవసరం - రాజ్ కుమార్ రెడ్డి

### - వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చిన విద్యార్థులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** శరీర దారుఢ్యానికి, మానసిక వికాసానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. డ్రాగన్ షోటేకాన్ కరాటే డు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్.గార్డెన్స్ లో ఆదివారం 24వ నేషనల్ కరాటే అండ్ కుంగ్ ఫు చాంపియన్షిప్-2025 పేరిట కరాటే పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్ కుమార్ రెడ్డి హాజరై పోటీల్లో ప్రతిభ కనబర్చిన కరాటే విద్యార్థులకు షీల్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరూ కరాటే శిక్షణ పొందాలని సూచించారు.అంతకుముందు కరాటే విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించి షీల్డును బహూకరించారు. ఈ కార్యక్రమంలో డ్రాగన్ షోటకాన్ కరాటే డు స్పోర్ట్స్ నిర్వాహకులు సలాం ఉమరుద్దీన్, సలీం, అమరేష్, కరాటే మాస్టర్ తిమ్మప్ప, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహులు, శివరాజ్, చామకూర నగేష్, ఎం.సంతోష్, వెంకటరావు, నర్సింహులు, కృష్ణ, నగరి నాగురావు, వివిధ రాష్ట్రాలకు చెందిన వందలాది మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
17 ఫిబ్రవరి 2025

# చదువుతోపాటు సోషల్ రెస్పాన్సిబిలిటీ నేర్పించండి

- టీవీ ఫోన్లతో ఏకాగ్రత లోపిస్తుంది
- వినటంతో ఏకాగ్రతతో పాటు నాలెడ్జ్ బిల్డ్ అవుతుంది
- బచ్పన్ పాఠశాల యాన్యువల్ డే లో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాఘవేంద్రరావు



మాట్లాడుతున్న బచ్పన్ పాఠశాల యాన్యువల్ డేలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాఘవేంద్రరావు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 16)ః వికారాబాద్ : విద్యార్థులకు చదువుతో పాటు సోషల్ రెస్పాన్సిబిలిటీ నేర్పించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సి.రాఘవేంద్రరావు అన్నారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలోని బచ్పన్ ప్లే స్కూల్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన రాఘవేంద్రరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సమాజంపై సాంఘిక బాధ్యత కలిగుండేలా తయారుచేయాలని తెలిపారు. ప్రస్తుత తరుణంలో పిల్లలకు ప్రతి విషయం టీవీ ఫోన్లు ఐపాడ్లు ఇచ్చి నేర్పించడంతో పిల్లలకు ఏకాగ్రత లోపిస్తుందని అన్నారు. ప్రతి



విషయము తెలుసుకోవాలన్న సాంఘిక మాధ్యమాలపై ఆధారపడవలసి వస్తుందని గుర్తుంచుకునే కెపాసిటీ తగ్గుతుంది అన్నారు. పిల్లలకు ఓపికగా ప్రతి విషయాన్ని వినడం నేర్పించాలని దీంతో ఏకాగ్రత పెరిగి ప్రతి విషయంపై నాలెడ్జ్ నిర్మాణం అవుతుందని అన్నారు. మహాభారత రచనలో వ్యాస మహర్షి చెప్పిన విషయాన్ని సరైన రీతిలో వినటంతో వినాయకుడు అంత పొద్దికగా మహాభారత రచన చేశాడని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు ఉదయం సరైన సమయానికి లేపే అలవాటు నేర్పాలని దాంతోనే సరైన క్రమశిక్షణ అలవాటు పడుతుందని అన్నారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించడం కూడా మంచి ఆరోగ్యానికి ఏకాగ్రతకు సహకరిస్తుందని దాంతో మెరుగైన విద్యార్థులను తయారు చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాజ్యలక్ష్మి, ప్రిన్సిపల్ శ్వేతా ప్రశాంతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వార్షికోత్సవంలో ప్రతి తరగతిలోని విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# వెంటాడిన ఆర్థిక ఇబ్బందులు

- ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మాజీ సర్పంచ్
- బషీరాబాద్ మండలం కాశీంపూర్‌లో ఘటన



చికిత్స పొందుతున్న మజీ సర్పంచ్ వెంకటయ్య

బషీరాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16)ః కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు వెంటాడడంతో ఓ గ్రామ మాజీ సర్పంచ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలంంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలాల ప్రకారం.. మండలంలోని కాశీంపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్‌గా వెంకటయ్య పనిచేశారు. పదవి కాలం ముగియడంతో మాజీ సర్పంచ్ గా మారారు. గత కొన్ని రోజుల నుంచి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. దీనికి తోడు కుటుంబ పరిస్థితులతో మనోవేధనకు గురయ్యాడు. ఈ క్రమంలో వెంకటయ్య పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంభీకులు చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంభీకులు వెంకటయ్యను వికారాబాద్ తరలించారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికి ఆందోళకరంగా ఉందని కుటుంభీకులు తెలిపారు.

# శివాలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన ఎంపీ డీకే అరుణ



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16)ః మండలం లోని గోకపస్లబాద్ గ్రామంలో నూతన శివాలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిజెపి ఎంపీ డీకే అరుణ హాజరయ్యారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని నంది విగ్రహానికి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నారంపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రెడ్డి, రాయచూరు చరణ్, మాజీ ఎంపిటిసి కేశవరెడ్డి, నర్సింలు, సతీష్ ముదిరాజ్, కోటకొండ రాము, అశోక్ ,బుగప్ప, వెంకటప్ప, నరసింహారెడ్డి ,రాములు, వెంకటేష్ ,సత్యప్ప గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో జరిగిన శుభ కార్య క్రమాలల్లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

- నూతన వధు వరులను ఆశీర్వాదించిన బుయ్యని

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 16)ః తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్ బి ఓ ఎల్ ప్యాక్టరీ అధినేత ఐన ఎమ్మెల్యే సోదరుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఆదివారం నాడు జరిగిన వివిధ శుభ కార్యక్రమాల ల్లో పాల్గొన్నారు పలువురు నేతలు, మిత్రులతో కలిసి పెండ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వాదించారు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి వెంట యూత్ కాంగ్రెస్ పార్టీ తాండూరు టౌన్ ప్రెసిడెంట్



బంటు వేణుగోపాల్, నేతలువికాస్, ప్రభాకర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

ముదిరాజ్ ఉద్యోగుల సంఘం

రాష్ట్ర అధ్యక్షుడిగా కొడంగల్ ఎక్సైజ్ సీఐ జీ.వెంకటేశ్

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొడంగల్ ఎక్సైజ్ సీఐ జీ.వెంకటేశ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బి.జంగయ్య (సీఐ పోలీసు), ఉపాధ్యక్షులుగా పి.వెంకటయ్య (ఏ సీ వాణిజ్య పన్నులు, జీఎస్‌టీ), యం.సురేందర్ (ఏ ఈ విద్యుత్ శాఖ), వి.ధన్‌రాజ్ (జే.ఏ పోలీసు సీఐడీ), బి.విఠల్ (ప్రొఫెసర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్), కోషాధికారిగా రాజమౌళి మహేశ్వర్ (ఎస్‌టీఓ ట్రెజరరీ శాఖ), సంయుక్త కార్యదర్శులుగా సురేశ్‌బాబు (సీఐ పోలీసు), కె.విష్ణువర్ధన్, కార్య నిర్వాహక కార్యదర్శులుగా పి.శ్రీనివాస్ (ఈఎస్ఐ వైద్య ఆరోగ్య శాఖ), కె.రామక్రిష్ణ, కొండలరావు (ఎక్సైజ్‌శాఖ),ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా బోయిన వెంకటేశ్వర్లు, యస్.అశ్విన్‌కుమార్, శివ, బి.ప్రసాద్, రాము (సీఐ కోదాడ), కో ఆర్డినేటర్‌గా తురక మహేశ్‌రాజ్ ఎన్నికయ్యారు.

## ధూమ్ ధామ్‌గా డాక్టర్ సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు

- పెద్ద ఎత్తున విశేష్ చెప్పిన పలువురు



జన్మదిన వేడుకల్లో డాక్టర్ సంపత్

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 16)ః

తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఐన డాక్టర్ సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం నాడు ఘనంగా జరుపుకున్నారు రెండు రోజుల క్రితమే ఘనంగా వివాహ వార్షికోత్సవా న్ని జరుపుకున్నా డాక్టర్ సంపత్ కుమార్, జన్మదిన వేడుకలను కూడా తమ కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషి లు, రాజకీయ పార్టీ లకు చెందిన నేతల మధ్య తమ నివాసంలో ఘనంగా జరుపుకున్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ జన్మదిన వేడుకలు ధూమ్ ధామ్ గా జరిగాయి పలువురు డాక్టర్ సంపత్ కుమార్ నివాసానికి చేరుకొని సంపత్ కుమార్ కు బర్త్ డే విశేష్ చెప్పి కేక్ కట్ చేయుంచి సంపత్ కుమార్ ను ఆయన సతీమణి ఐన సునీత సంపత్ లను ఘనంగా సన్మానం చేశారు.

## నేడు సోమనుగుర్తిలో వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

- అందరూ-ఆహ్వానితులే...



పూడుర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16)ః వేద ˇఎ ం డి తˇ ు ల మంత్రోచ్ఛరణల మధ్య వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు మండల పరిధిలోని సోమన్గుర్తి గ్రామంలో సోమవారం నుండి బుధవారం వరకు జోషి వెంకట చారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయం నందు ఆంజనేయస్వామి, గణపతి, శివలింగం,నవగ్రహ, ధ్వజస్తంభం, నాభి శిలా (బొడ్రాయి) విగ్రహాల ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని వెంకటాపూర్ గ్రామంలో మెంటేపల్లి శ్రీనివాసులు కుమారుడు నరేష్ నాయుడు(నూతన వధువు వరులు) వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నీళ్ల నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో శ్రీరంగాపూర్ మండల సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, విలేజ్ ప్రెసిడెంట్ జగతి, జానంపేట మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, పెబ్బేరు మండల పార్టీ ప్రెసిడెంట్ రాములు యాదవ్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ ఆంజనేయులు నాయుడు, తిరుపతయ్య, రఘు, రాము ,పరశురాం ,రఘు , కృష్ణయ్య , ఎల్ల స్వామి , సురేష్ , మాజీ సింగిల్ విండ్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ప్రభాకర్ రెడ్డి,అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఈద్గాన్ పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ కుమారుడు గోపాల్ రాఘవేందర్ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన డీసీఎంఎస్ ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆయనతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**రాజాపూర్ మేజర్ న్యూస్ :** కల్లేపల్లి,బచ్చిరెడ్డికుంట తాండా కాట్రావత్



వాచ్యనాయక్ కూతురు పూజా వివాహా వేడుకల్లో నూతన వధువరులను ఆశీర్వదించిన డీసీఎంఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు శ్రీశైలం యాదవ్,యువ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలో ఆదివారం డి. వెంకటేష్ డి.శారద ల కుమారుడు అనిల్ కుమార్, సాత్విక, అదేవిధంగా మండల పరిధిలోని వర్నెలో శివకుమార్ పవిత్రల వివాహ మహోత్సవంలో అడ్డాకుల మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలలో అడ్డాకుల మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, అడ్డాకుల మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టి శ్రీనివాస్ రెడ్డి, అడ్డాకుల మండల బారాస సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, అడ్డాకుల మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, మాజీ సర్పంచ్ గోద జయన్న గౌడ్, మాజీ ఎంపీటీసీలు రంగన్న గౌడ్, సుధాకర్ రెడ్డి, కదిరె శ్రీనివాస్ యాదవ్, కొండన్న, సత్తన్న, డి శ్రీనివాస్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి మహేష్ యాదవ్, బాబు, సాయన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి ఘన సన్మానం

### - పలు పార్టీలు ప్రజాసంఘాల అభినందనలు



**పాలమూరు మేజర్ న్యూస్:** ఈ ఏడాది జనవరి 20,28 తేదీల్లో సంగారెడ్డిలో జరిగిన సిపిఎం రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై మొదటిసారిగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన అమరచింతకు చెందిన జాన్ వెస్లీని వివిధ పార్టీలు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పుష్పగుచ్చాలు, జ్ఞాపకాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్ర లక్ష్మీ నగర్ కాలనీ అరుంధతి భవన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ వివిధ రంగాలపై ప్రభావం అంశంపై ఏర్పాటుచేసిన సెమినార్‌కు వచ్చిన సందర్భంగా ఆయన మిత్రులు ప్రజాసంఘాల ప్రతినిధులు జాన్ వెస్లీని కలిసి అభినందనలు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రాములు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు సాగర్, భూపాల్, వెంకట్ రాములు, కే గోపాల్, కురుమూర్తితో కలిసి పుష్పగుచ్చవా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ శాలువా కప్పి సన్మానించి విద్యార్థి పోషించ నుంచి అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన వెస్లీకి రాష్ట్ర కార్యదర్శి పదవి రావడం అభినందనీయం అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్, ఏఐటీయూసీ సురేష్, ప్రముఖ న్యాయవాది బెక్కం జనార్ధన్, మాణిక్యం రాజు, కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఎం ఈ ఎఫ్, పెన్షనర్స్ అసోసియేషన్ తోపాటు ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు వేస్లీని అభినందించిన వారిలో ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పద్మావతి గార్డెన్లో చేతన్ కుమార్ రెడ్డి నిహారిక వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా మండల పరిధిలోని జైన తిరుమలాపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు గుడిసె కుమార్ రేవతి వివాహానికి హాజరై కొత్త దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు

## సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కు వినతి పత్రం అందజేసిన ఆయాకట్టు రైతులు

**మదనాపురం మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా మదనాపురం మండలం,కొత్తకోట మండలం పరిధిలో భారీ నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకం లిఫ్ట్ -2 ఆమడబాకుల ఏనుకుంట రిజర్వాయర్ పరిధిలోని ఆయకట్టు పనులు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో తేది 22/08/2005 సంవత్సరంలో నీటిపారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,వనపర్తి ఎమ్మెల్యే డా" జి.చిన్నారెడ్డి భూమి పూజ చేశారు. 7సంవత్సరాలలో ఏనుకుంట రిజర్వాయర్ పనులు పూర్తి కావడంతో ఆనాటి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి సుదర్శన్ రెడ్డి మరియు దేవరకద్ర ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి రిజర్వాయర్ కు నీళ్లు విడుదల చేసి ప్రారంభోత్సవం చేశారు.గత 13 సంవత్సరాల నుండి నేటి వరకు ఆయకట్టు సాగు కాలువలను పాలకులు అధికారులు పట్టించుకోకపోవడంతో వడ్డెవాట,వడ్డెవాట తాండ,తీర్మాలయాపల్లి,ఆజ్జకొల్లు, చర్లపల్లి ఆయకట్టు పరిధిలోని దాదాపుగా 3 వేల ఎకరాల వరకు సిస్తూ సాగు అవుతుందని కాలువల ద్వారా నీళ్లు ముందుకు వెళ్లలేక పిచ్చిమొక్కలు,ముండ్లపొదలు, జమ్మూ, సిల్టు మరియు చెత్త చెదారం కాలువల విపరీతంగా పెరుకపోవడంతో చివరిదాకా నీళ్ళు పారక రైతులకు సాగునీరు అందక నానా అవస్థలు పడుతున్నారు.ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన రైతుల సమస్యలను అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకునే వారు దిక్కులేరని కొందరు రైతు పొలాలు బీడు భూములుగా మారాయి.13 సంవత్సరాలుగా రైతులు ఆందోళన చెందుతూ కన్నీరు మున్నీరవుతున్నారు. దయచేసి ఆయకట్టు పరిధిలోని సాగునీటి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.

## ఆత్మీయ మిత్రునికోసం.. అందరూ ఒక్కటయ్యారు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** అకస్మాత్తుగా ఆత్మీయ మిత్రుడి గుండె ఆగిపోయింది. దీంతో అతడితోపాటు పదవ తరగతి వరకు చదువుకున్న మిత్రులంతా ఒక్కటై ఆతని కుటుంబానికి అండగా నిలిచారు. జడ్చర్లలో నెలకొన్న ఈ సంఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. బాదేపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 1989-90 బ్యాచ్‌కు చెందిన కావలి మల్లయ్య (మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామం) ఇటీవల ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. ఈ అనుకోని విషాద ఘటన మిత్రులందరినీ తీవ్రంగా కలచివేసింది. పిల్లల చదువులు, వారి కుటుంబం అనేక ఆర్థిక ఇబ్బందులతో ఉందని తెలుసుకొని , వారికి తమ సహాయ సహకారం ఎంతో అవసరమని భావించి బాదేపల్లి హై స్కూల్ బ్యాచ్ స్నేహితులందరూ వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. కుటుంబసభ్యులను పరామర్శించి రూ.51,011 నగదు, నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో విఠాల సంతోష్ కుమార్, రాజేష్, తాహేర్, మల్లికార్జున్, నారాయణ, రమణ, రామకొండ, భీమయ్య, కిట్టు, రాధాకృష్ణ, శివ, బాలకృష్ణ, లింగారెడ్డి గ్రామస్తులు ఆంద్రూస్, పండుగ శంకరయ్య, జెర్మియా, శ్రీనివాస్ గౌడ్ యాకోబు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** బుద్ధారం గ్రామానికి చెందిన చటమోని పెద్ద బాలయ్య (75) మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ పరామర్శించి ఓదార్చి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు ఆర్థిక సహాయం కింద అందజేశారు ఈ కార్యక్రమంలో చిక్కంద్ర లక్ష్మయ్య అయ్యన్న కృష్ణయ్య మల్లయ్య ఏర్పుల శీను సహదేవుడు వంగూరి నారాయణ మాసయ్య మునేష్ బాలరాజు తదితరులు ఉన్నారు

## 1500 కేజీల నల్ల బెల్లం పట్టివేత

### - ముగ్గురి నిందితులపై కేసు నమోదు



**వంగూరు మేజర్ న్యూస్.** మండల పరిధిలోని తిరుమలగిరి తండాలో ఆదివారం అక్రమంగా తరలిస్తున్న నాటు సారా తయారుచేసే 1500 కేజీల నల్ల బెల్లం తో పాటు 50 కేజీల ఆలం 10 లీటర్ల నాటు సారాను ఎస్ టి ఎఫ్ బీ టీం సిఐ బిక్షరెడ్డి ఎస్ ఐ బాలరాజు సిబ్బంది కలిసి మాటు వేసి పట్టుకున్నారు. హైదరాబాదు నుండి తిరుమలగిరి తండాకు నల్ల బెల్లాన్ని తరలిస్తున్న వాహనాన్ని మాటు వేసి చాకచక్యంగా ఎక్సైజ్ పోలీసు సిబ్బంది పట్టుకున్నారు. నల్ల బెల్లాన్ని సరఫరా చేస్తున్న రమేష్ శ్రావణ్ లక్ష్మణ్ పర్వత్ అనే ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వాహనంతో పాటు నిందితులను అరెస్టు చేసి కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ బిక్ష రెడ్డి తెలిపారు. నల్లబెల్లాని పట్టుకున్నటువంటి ఎస్ టి ఎఫ్ బి టీమును ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి కమలహాసన్ రెడ్డి ఎస్టిఎఫ్బి టీం లీడర్ ప్రదీప్ రావు లు అభినందించారు.

## ఆడకూతరు పెండ్లికి అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఖానాపూర్ గ్రామానికి చెందిన కటికే శ్రీను కూతురు మమత వివాహానికి 10,000 రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. ఈ కార్యక్రమంలో ముస్తాఫా, సాయిరాం, శేఖర్, శ్రీను, రాఘవేందర్, నరేష్ గ్రామస్తులుబీఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
17 ఫిబ్రవరి 2025

## సీసీ రోడ్డుకు మోక్షం ఎప్పుడు...?

- రోడ్డును తొవ్వి వదిలేసిన కాంట్రాక్టర్..!
- ఇబ్బందులు పడుతున్న, వ్యాపారస్తులు, ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని గాంధీ నగర్ పోస్ట్ ఆఫీస్ వెనకాల గల్లీలో ఉన్న సిసి రోడ్డుకు మోక్షం ఎప్పుడు అంటూ ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. గత 15 రోజుల క్రితం సిసి రోడ్డు ను ఏర్పాటు చేస్తామనిఓ కాంట్రాక్టర్ హడావుడిగా తొవ్వి గాలికి వదిలేయడంతో తీవ్ర ఇబ్బం దులు పడుతున్నామని ఆయా దుకాణాల వ్యాపారస్తులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రద్దీగా ఉండే ఈ గల్లి లో బాటసారులు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నా ఎవరు పట్టించుకోవడంలేదని వాపోయారు, రోడ్డు తొవ్వి అలానే వదిలేయడంతో కస్టమర్లు రాక దుఖాణాలు వెల వెల పోతున్నాయని తమ గోడును విన్నవించారు, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టించుకోని సీసీ రోడ్డు తో పాటు డ్రైనేజీని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## బిఆర్ఎస్ క్యాలెండర్.. డైరీ ఆవిష్కరణ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర క్యాలండర్, డైరీని పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డా. సి.లక్ష్మారెడ్డి ఆదివారం జడ్చర్ల లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మాజీ జెడ్పి వైస్‌చైర్మన్ కోడుగల్ యాదయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి, కౌన్సిలర్లు నందకిషోర్ గౌడ్, చైతన్య, మాజీ ఎంపిటిసి భరత్, మాజీ మూడ డైరెక్టర్లు ఇంతియాజ్ ఖాన్, బోయ శ్రీకాంత్, నాయకులు శంకర్ నాయక్, నాగిరెడ్డి, బాలు పాల్గొన్నారు.

## తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ టెస్ట్ నిర్వహణ

- విద్యార్థులకు బెల్ట్ ప్రదానం చేసిన ప్రజా ప్రతినిధులు
- ముఖ్యఅతిధులుగా హాజరైన కొత్తకోట ఎస్సై, ప్రజాప్రతినిధులు





**మదనాపురం మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీలో ఘనంగా తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా కొత్తకోట,మదనాపురం మండలంలోని పాలెం, కనిమేట. అగ్రహారం మోజర్ల గ్రామానికి చెందిన విద్యార్థులు మొత్తం 249మంది పాల్గొని జిల్లాలోనే మొట్టమొదటి సారిగా 249 మందికి టెస్టు నిర్వహించడం ఇదే మొదటిసారి. ఇందులో ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ప్రశాంత్, కొత్తకోట టౌన్ ఎస్సై ఆనంద్, మాజీ జెడ్పిటిసి పిజె బాబు, మాట్లాడుతూ దేశ రక్షణ కొరకు ఆర్మీ జవాన్లు ఎంత ముఖ్యమో మార్షల్ ఆర్ట్స్ కరాటే విద్యార్థులు అంతే ముఖ్యం.అవసరం వస్తే దేశానికి సేవ చేయడానికి ముందుండాలని అన్నారు. అదేవిదంగా ఆత్మరక్షనకు ఎంతో ఉపయోగం ఉంటుంది. అని అన్నారు. సినియర్ కోచ్ పెంటన్న యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు సరైన మార్గంలో పెట్టాలి లేదంటే ప్రస్తుతం ఉన్నా సమాజంలో విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసవుతున్నారు. తైక్వాండో, యోగ వంటి వాటిని అలవరుచుకోవాలి అని అన్నారు. విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తున్న మాస్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బి .శ్రీనివాసులు,మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ పెంటన్న యాదవ్, తైక్వాండో జిల్లా అధ్యక్షులు నరేష్, కోచులు రవి, శివశంకర్, పరశురాం. యాదగిరి. కురుమూర్తి. అరవిందు. వెంకటేష్, రమేష్ రెడ్డి, సంతోష్, గౌతమ్, శివయ్య, అంజి,రాము విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యార్థులకు బెల్టులు వారి చేతుల మీదుగా అందించడం జరిగింది.

## ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలి : కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్:** సమాజంలోని ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయతీ ఆశాదీప్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతా రాముల, లక్ష్మణ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అంతకుముందు దేవాలయానికి వచ్చిన కాయితీ ఆశాదీప్ రెడ్డికి ఘన స్వాగతం పలికి జ్ఞాపికను అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల్లోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని రోజుకు కొంత సమయం దేవాలయాల్లో గడపాలన్నారు, భక్తిశ్రద్ధలతో సీతారాముల, లక్ష్మణ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించారు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు ఉన్నారు.

